www.eenadupratibha.net

# ఏపీపీఎస్సీ గ్రూప్ 2 మెయిన్స్

## పేపర్ 3: మోడల్ గ్రాండ్ టెస్ట్

సమయం: 2 గంటల 30 నిమిషాలు | గరిష్ఠ మార్కులు: 150

**1.** 1938లో భారత జాతీయ కాంగ్రెస్ ఎవరి సారథ్యంలో జాతీయ ప్రణాళికా కమిటీని వేసింది?

1) ఎం.కె. గాంధీ
2) మోతీలాల్ నెహ్రూ
3) జవహర్‌లాల్ నెహ్రూ
4) నేతాజీ

**2.** గ్రామీణాభివృద్ధి, వికేంద్రీకరణ ప్రధాన లక్ష్యాలుగా 'సర్వోదయ ప్రణాళిక'ను ఎవరు రూపొందించారు?

1) ఎస్.ఎన్. అగర్వాల్
2) జయప్రకాశ్ నారాయణ్
3) మానవేంద్రనాథ్ రాయ్
4) ఎస్.ఎస్. ఆర్దేషికర్

**3.** ప్రణాళిక అమలుకు ద్రవ్యాన్ని కింది ఏ మార్గం ద్వారా సేకరిస్తారు?

1) బడ్జెట్ వనరులు
2) విదేశీ సహాయం
3) లోటు ద్రవ్య విధానం
4) అన్నీ

**4.** ఒక సంవత్సరం ముందుగానే రద్దయిన ప్రణాళిక ఏది?

1) 3వ 2) 4వ 3) 5వ 4) 6వ

**5.** భారతదేశంలో సూచనాత్మక ప్రణాళికలను ఎప్పటి నుంచి అమలు చేస్తున్నారు?

1) 8వ ప్రణాళిక
2) 6వ ప్రణాళిక
3) 4వ ప్రణాళిక
4) 10వ ప్రణాళిక

**6.** కిందివాటిలో ఏ ప్రణాళికను చుట్టిన ప్రణాళిక, దొర్లాడే ప్రణాళిక లేదా బంగారు ప్రణాళిక అని పిలుస్తారు?

1) నిరంతర ప్రణాళిక 2) 8వ ప్రణాళిక 3) 10వ ప్రణాళిక 4) 12వ ప్రణాళిక

**7.** మన దేశంలో ఇప్పటివరకు ఎన్ని వార్షిక ప్రణాళికలను అమలు చేశారు?

1) 12 2) 5 3) 6 4) 3

**8.** సూచనాత్మక ప్రణాళికలను ప్రపంచంలో మొదటగా అమలు చేసిన దేశాన్ని గుర్తించండి.

1) రష్యా 2) అమెరికా 3) ఫ్రాన్స్ 4) ఇంగ్లండ్

**9.** వనరుల వినియోగం పూర్తిగా ప్రభుత్వ ఆదేశాల మేరకు ఉంటుంది. ప్రభుత్వ నియంత్రణలో రూపొందించి అమలుపరచిన ప్రణాళికను గుర్తించండి.

1) సూచనాత్మక ప్రణాళిక
2) వికేంద్రీకృత ప్రణాళిక
3) నిర్దేశాత్మక ప్రణాళిక
4) పెట్టుబడిదారీ ప్రణాళిక

**10.** కిందివాటిలో భిన్నమైన ప్రణాళిక ఏది?

1) 1వ 2) 3వ 3) 5వ 4) 8వ

**11.** మొత్తం ప్రణాళికల్లో అత్యధిక వృద్ధి రేటు సాధించిన ప్రణాళికను గుర్తించండి.

1) 1వ 2) 5వ 3) 8వ 4) 11వ

www.eenadupratibha.net

**12.** కిందివాటిలో భారత ప్రణాళికల విజయాలను గుర్తించండి.

1) జాతీయ ఆదాయం, తలసరి ఆదాయం పెరిగింది.

2) ఆహార ధాన్యాల ఉత్పత్తిలో స్వయం సమృద్ధి సాధించారు.

3) పారిశ్రామిక వృద్ధి; సైన్స్ అండ్ టెక్నాలజీ పరిజ్ఞానం పెరిగింది.

4) అన్నీ

**13.** హారడ్ – డోమర్ వృద్ధి నమూనా ప్రకారం రూపుదిద్దుకున్న ప్రణాళికను గుర్తించండి.

1) 1వ ప్రణాళిక  2) 2వ ప్రణాళిక  3) 4వ ప్రణాళిక  4) 6వ ప్రణాళిక

**14.** సరళీకృత ఆర్థిక విధానాలను ఏ ప్రణాళికా కాలంలో అమలు చేశారు?

1) 2వ ప్రణాళిక  2) 5వ ప్రణాళిక  3) 8వ ప్రణాళిక  4) 11వ ప్రణాళిక

**15.** ఆహార ధాన్యాల ఉత్పత్తిలో స్వయం సమృద్ధిని ఏ ప్రణాళికా కాలంలో సాధించారు?

1) 3వ ప్రణాళిక  2) 5వ ప్రణాళిక  3) 6వ ప్రణాళిక  4) నిరంతర ప్రణాళిక

**16.** స్వాతంత్ర్యం రాక ముందు అప్పటి ప్రభుత్వం ప్రణాళికా అభివృద్ధి విభాగాన్ని ఎప్పుడు ఏర్పాటు చేసింది?

1) 1944  2) 1934  3) 1946  4) 1945

**17.** 1956 పారిశ్రామిక విధాన తీర్మాన లక్ష్యాలను గుర్తించండి.

ఎ) సత్వర పారిశ్రామికీకరణ ద్వారా ఆర్థికాభివృద్ధిని వేగవంతం చేయడం

బి) ప్రభుత్వ రంగాన్ని విస్తృతపరచడం

సి) ప్రైవేటు ఏకస్వామ్యాలను, ఆర్థిక కేంద్రీకరణను నిరోధించడం

డి) విశాలమైన, అభివృద్ధికరమైన సహకార రంగాన్ని నిర్మించడం

1) ఎ, డి సత్యం  2) బి, సి సత్యం  3) ఎ, సి, డి సత్యం  4) అన్నీ సత్యమే

**18.** భారత ప్రభుత్వం పరిశ్రమల అభివృద్ధి, క్రమబద్ధీకరణ చట్టాన్ని (IDRA) ఎప్పుడు చేసింది?

1) 1991  2) 1971  3) 1951  4) ఏదీకాదు

**19.** ప్రభుత్వం పారిశ్రామిక లైసెన్సింగ్ విధానం గురించి 1956 పారిశ్రామిక విధాన తీర్మానానికి ఎప్పుడు సవరణలు చేసింది?

1) 1970  2) 1973  3) 1975  4) అన్నీ సరైనవే

**20.** లైసెన్సింగ్ విధానంలోని లోపాలను పరిశీలించడానికి ఏర్పాటు చేసిన కమిటీ?

1) విజయ్ కేల్కర్ కమిటీ  2) డాక్టర్ ఆర్.కె. హజారీ కమిటీ

3) ఎం. నరసింహం కమిటీ  4) డాక్టర్ మనోజ్ కుమార్ కమిటీ

**21.** 1977 పారిశ్రామిక విధాన తీర్మానం చిన్న పరిశ్రమలకు రిజర్వ్ చేసిన వస్తువుల సంఖ్యను 180 నుంచి ఎంతకు పెంచింది?

1) 226  2) 407  3) 607  4) 807

**22.** 1977 తీర్మానం ప్రకారం పెద్ద పరిశ్రమలు చేపట్టాల్సినవి గుర్తించండి.

1) మౌలిక పరిశ్రమలు

2) మూలధన వస్తువుల పరిశ్రమలు

3) ఉన్నత సాంకేతిక నైపుణ్యాలు ఉపయోగించే పరిశ్రమలు

4) అన్నీ

**23.** 1980, జులై 3న ప్రకటించిన పారిశ్రామిక విధానంలోని ముఖ్యాంశాలేవి?

1) ప్రభుత్వ రంగ సమర్థతను పునరుద్ధరించడం

2) ఆర్థిక ఫెడరలిజం

3) న్యూక్లియస్ సంస్థలు

4) అన్నీ సరైనవే

**24.** 1991, జులై 24 నూతన పారిశ్రామిక విధాన తీర్మాన ప్రకటన చేసే నాటికి భారత ప్రధానమంత్రి ఎవరు?

1) రాజీవ్ గాంధీ 2) వి.పి. సింగ్

3) పి.వి. నరసింహారావు 4) మన్మోహన్ సింగ్

**25.** 1991 పారిశ్రామిక తీర్మానం కేవలం 18 పరిశ్రమలను తప్ప మిగతా అన్నింటినీ లైసెన్స్ పరిధి నుంచి తప్పించింది. అయితే ప్రభుత్వానికి ఎన్ని పరిశ్రమలను రిజర్వ్ చేసింది?

1) 8 2) 10 3) 12 4) 17

**26.** 1991 తీర్మానం 100% వరకు విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులను (ఎఫ్‌డీఐ) అనుమతించిన రంగాలను గుర్తించండి.

1) తేయాకు తోటలు 2) గృహ నిర్మాణం, హోటళ్లు

3) రోడ్లు, వంతెనలు లాంటివి 4) అన్నీ

**27.** భారత సంస్థలు నడిపే వార్తా పత్రికల్లో ఎంత శాతం వరకు ఎఫ్‌డీఐలను అనుమతించారు?

1) 26% 2) 35% 3) 51% 4) 100%

**28.** స్వాతంత్ర్యానంతరం 1947లో FERA చట్టాన్ని సవరించి నూతన FERA చట్టాన్ని ఎప్పుడు చేశారు?

1) 1991 2) 1973 3) 1983 4) 1999

**29.** ప్రస్తుతం భారత ప్రభుత్వ నియంత్రణలో ఉన్న లేదా ప్రభుత్వ రంగానికి రిజర్వ్ చేసిన పరిశ్రమలను గుర్తించండి.

1) ఆయుధాలు, మందుగుండు సామాగ్రి 2) అణుశక్తి

3) రైల్వేలు 4) అన్నీ

**30.** దేశ ఆర్థిక వ్యవస్థలో పాక్షిక సరళీకరణ చర్యలను ఎప్పటి నుంచి ప్రారంభించారు?

1) 1991 2) 1995 3) 1980 4) 1973

**31.** మానవాభివృద్ధి సూచికను లెక్కించడానికి పరిగణనలోకి తీసుకునే కారకాలను గుర్తించండి.

1) తలసరి ఆదాయం 2) విద్య, వైద్య, ఆరోగ్య సౌకర్యాలు

3) జీవన ప్రమాణం 4) అన్నీ

**32.** మానవాభివృద్ధి సూచికను లెక్కించడానికి 2010 నుంచి అంకమధ్యమం బదులుగా దేన్ని ఉపయోగిస్తున్నారు?

1) మధ్యగతం 2) బాహుళకం 3) గుణమధ్యమం 4) తరగతి అంతరం

**33.** గ్రీన్ జీడీపీ అంటే ఏమిటి?

1) పర్యావరణ సంబంధిత ఆదాయాన్ని జాతీయాదాయంలో కలపకుండా లెక్కకట్టిన జీడీపీ

2) పర్యావరణ నష్టానికి జీడీపీని సర్దుబాటు చేయడం

3) పర్యావరణ సంబంధిత ఆదాయ సృష్టి కలిగిన జీడీపీ

4) పర్యావరణంపై అవగాహనా రాహిత్యం గల జీడీపీ

**34.** హరిత స్థూల దేశీయోత్పత్తి భావనను ప్రవేశపెట్టిన మొదటి దేశం ఏది?

1) బ్రిటన్ 2) భారత్ 3) అమెరికా 4) చైనా

**35.** జీడీఐ - 2015 నివేదిక ప్రకారం లైంగిక అసమానత్వ సూచీ విలువను భారతదేశంలో ఎంతగా అంచనా వేశారు?

1) 0.641 2) 0.584 3) 0.563 4) 0.561

**36.** అభిలషణీయ జనాభా సిద్ధాంతం వేటి మధ్య సంబంధాన్ని తెలియజేస్తుంది?

1) జనాభా, ఆహార సప్లయ్ 2) జనాభా, మొత్తం వనరులు

3) ప్రస్తుత జనాభా, జనాభా వృద్ధి రేటు 4) మొత్తం జనాభా, శ్రామిక జనాభా

**37.** ప్రధాన శ్రామికులు అంటే ఏదైనా ఉత్పత్తి కార్యక్రమంలో సంవత్సరానికి కనీసం ఎన్ని రోజులు తక్కువ కాకుండా పాల్గొనాలి?

1) 183 2) 170 3) 215 4) 235

**38.** భారతదేశంలో అధిక జనన రేటుకి కారణం?

1) వ్యవసాయ ఆధిక్యత 2) అల్ప స్థాయి పట్టణీకరణ

3) పేదరిక విషవలయాలు 4) అన్నీ

**39.** ప్రతి సంవత్సరం జులై 11ని ప్రపంచ జనాభా దినోత్సవంగా జరపడానికి కారణం ఏమిటి?

1) ప్రపంచ జనాభా 1 బిలియన్‌కు చేరిన రోజు

2) ప్రపంచ జనాభా 5 బిలియన్లకు చేరిన రోజు

3) ప్రపంచ జనాభా 8 బిలియన్లకు చేరిన రోజు

4) ప్రపంచ జనాభా 10 బిలియన్లకు చేరిన రోజు

**40.** 2011 జనాభా లెక్కల ప్రకారం దేశ జనాభాతో పోల్చితే రాష్ట్ర జనాభా శాతం?

1) తగ్గింది 2) పెరిగింది 3) స్థిరంగా ఉంది 4) ఏదీకాదు

**41.** భారతదేశ జనాభా లెక్కల్లో ఏ సంవత్సరాన్ని గొప్ప విభాజక సంవత్సరంగా పిలుస్తారు?

1) 1881 2) 1921 3) 1961 4) 2001

**42.** జనాభాపై మొదటిసారి 'An Essay on the Principles of Populaiton' అనే వ్యాసాన్ని రాసినవారు

1) ఆడమ్ స్మిత్ 2) టి.ఆర్.మాల్థస్ 3) రాబిన్స్ 4) జీన్‌డ్రీజ్

**43.** సంస్కరణల తర్వాత కాలం నుంచి దేశం మొత్తం పెట్టుబడుల్లో సుమారు 70% అభివృద్ధి చెందిన రాష్ట్రాలకు తరలిపోయిందని పేర్కొన్న ప్రముఖుడు

1) ఎం.జె. కురియన్ 2) ఎస్.ఎ. సిద్ధిఖీ 3) అమర్త్యసేన్ 4) సర్ఫరాజ్ ఖాన్

**44.** 2011 జనాభా లెక్కల ప్రకారం దేశంలో శ్రామిక జనాభా ఎంత? (కోట్లలో)

1) 38 2) 48 3) 58 4) 73

**45.** ఎన్ఎస్ఎస్ఓ 68వ రౌండ్ సర్వే ప్రకారం వివిధ రంగాలపై ఆధారపడిన జనాభా అవరోహణ క్రమంలో

1) వ్యవసాయం - సేవలు - పరిశ్రమలు

2) వ్యవసాయం - పరిశ్రమలు - సేవలు

3) సేవలు - పరిశ్రమలు - వ్యవసాయం

4) సేవలు - వ్యవసాయం - పరిశ్రమలు

www.eenadupratibha.net

**46.** వస్తు మార్పిడి పద్ధతిలోని ఇబ్బందులను గుర్తించండి.

ఎ) వస్తు మార్పిడికి ఇరు పక్షాల కోర్కెలలో సమన్వయం లేకపోవడం

బి) వస్తు విలువను తెలుసుకునే సామాన్య కొలమానం లేకపోవడం

సి) అవసరాన్ని బట్టి వస్తువును విభజించడానికి వీలు లేకపోవడం

డి) వాయిదా చెల్లింపుల్లో ఇబ్బంది ప్రత్యేకీకరణకు అవకాశం

1) ఎ, బి మాత్రమే 2) బి, సి మాత్రమే

3) ఎ, బి, సి మాత్రమే 4) అన్నీ సరైనవే

**47.** 'ప్రజలందరూ దేన్ని ద్రవ్యంగా సార్వత్రికంగా ఒప్పుకుంటే దాన్నే ద్రవ్యం అంటారు' అని నిర్వచించిన ఆర్థికవేత్త

1) సెలిగ్‌మన్ 2) క్రౌథర్ 3) కీన్స్ 4) ఎ.సి. పిగూ

**48.** కిందివాటిలో కాగితపు ద్రవ్యం కానిది ఏది?

1) పరివర్తనీయ ద్రవ్యం 2) అపరివర్తనీయ కాగితపు ద్రవ్యం

3) శాసనపు ద్రవ్యం 4) టోకెన్ ద్రవ్యం

**49.** భారదేశంలో $M_1, M_2, M_3, M_4$ అనే నాలుగు రకాల ద్రవ్య భావనలను రిజర్వ్ బ్యాంకు ఎప్పటి నుంచి ప్రవేశపెట్టింది?

1) 1956 2) 1969 3) 1977 4) 1985

**50.** మన దేశంలో సంకుచిత ద్రవ్యంగా దేన్ని పిలుస్తారు?

1) $M_1$ 2) $M_2$ 3) $M_3$ 4) $M_4$

**51.** ఏ ద్రవ్యాన్ని విశాల ద్రవ్యంగా పిలుస్తారు?

1) $M_1$ 2) $M_2$ 3) $M_3$ 4) $M_4$

**52.** ప్రధాని నరేంద్ర మోదీ గత సంవత్సరం నవంబరులో రూ.500, రూ.1000 నోట్లను చలామణి నుంచి తప్పించారు. అయితే మొత్తం చలామణిలో ఉన్న కరెన్సీలో ఈ నోట్ల వాటా ఎంత శాతం?

1) 52.9% 2) 62.9% 3) 72.9% 4) 82.9%

**53.** రిజర్వ్ బ్యాంకు అనుసరిస్తున్న కనిష్ఠ నిల్వల పద్ధతిలో కచ్చితంగా బంగారం నిల్వలు ఎంతమేరకు ఉండాలి?

1) రూ.115 కోట్లు 2) రూ.85 కోట్లు 3) రూ.75 కోట్లు 4) ఏదీకాదు

**54.** పెద్ద నోట్ల రద్దుకు ముందువరకు భారత ఆర్థిక వ్యవస్థలో అధికంగా చలామణిలో ఉన్న కరెన్సీ నోటు ఏది?

1) రూ.100 2) రూ.500 3) రూ.1000 4) రూ.50

**55.** $M_1$ ద్రవ్యాన్ని గుర్తించండి.

1) కరెన్సీ 2) డిమాండ్ డిపాజిట్లు 3) ఇతర డిపాజిట్లు 4) అన్నీ

**56.** ఒక దేశ కేంద్ర బ్యాంకు ఏయే విధులు నిర్వహించాలో తెలియజేసిన కేంద్ర బ్యాంకును గుర్తించండి.

1) రిక్స్ బ్యాంకు 2) బ్యాంక్ ఆఫ్ ఇంగ్లండ్

3) బ్యాంక్ ఆఫ్ ఫ్రాన్స్ 4) బ్యాంక్ ఆఫ్ అమెరికా

**57.** కేంద్ర బ్యాంకు ప్రధాన విధి స్థిరత్వాన్ని కాపాడటం అంటే ద్రవ్య ప్రవాహాన్ని నియంత్రించడం అని ఎవరు నిర్వచించారు?

1) కిచ్, ఎల్‌కిన్ 2) ఎం.హెచ్.డి. కోక్

3) సెలిగ్‌మన్ 4) జాన్ హిత్రూ

**58.** రిజర్వ్ బ్యాంకుకు దేశంలోని అన్ని బ్యాంకులను నియంత్రించే అధికారాన్ని కల్పించిన చట్టం

1) బ్యాంకింగ్ రెగ్యులేటింగ్ యాక్ట్ 1949

2) వేస్ అండ్ మీన్స్ యాక్ట్

3) షెడ్యూల్డ్ బ్యాంక్స్ రెగ్యులేటింగ్ యాక్ట్

4) అన్నీ

**59.** రిజర్వ్ బ్యాంకు సీఆర్ఆర్‌ని ఎంత శాతానికి తీసుకురావాలనేది ఆర్‌బీఐ దీర్ఘకాలిక లక్ష్యం? (కనిష్ఠ స్థాయి)

1) 1.5% 2) 3% 3) 4.5% 4) 6.0%

**60.** వ్యత్యాస వడ్డీ రేట్ల పథకాన్ని ప్రభుత్వం ఎప్పుడు ప్రవేశపెట్టింది?

1) 1972 2) 1982 3) 1985 4) 1991

**61.** కిందివారిలో సంప్రదాయ వృద్ధి ఆర్థికవేత్తలను గుర్తించండి.

1) ఆడమ్ స్మిత్ 2) టి.ఆర్. మాల్థస్ 3) డేవిడ్ రికార్డో 4) అందరూ

**62.** అల్పాభివృద్ధి చెందిన దేశాలు 'అల్ప స్థాయి సమతౌల్య' బోనులో బందీయై ఉన్నాయని పేర్కొన్న ఆర్థికవేత్తను గుర్తించండి.

1) రిచర్డ్‌ఆర్. నెల్సన్ 2) షుల్జ్ 3) షుంపీటర్ 4) రాబిన్స్

**63.** భారీ ఎత్తున పారిశ్రామికీకరణ వీలు కాని దేశాలు కనీస కనిష్ఠ పయత్నాన్ని ప్రదర్శించి ఆర్థిక వెనుకబాటుతనం నుంచి బయటకు రావాలని సూచించిన ఆర్థికవేత్త

1) రోడాన్ 2) హార్వే లైబిన్‌స్టీన్ 3) రోస్టోవ్ 4) గౌతమ్ మాథుర్

**64.** జాతీయాదాయంలో కనీసం 10 శాతాన్ని పొదుపు చేసి పరిశ్రమలపై పెట్టుబడి పెడితే అభివృద్ధి చెందిన దేశాలు క్లిష్టమైన టేకాఫ్ దశను సులభంగా దాటవచ్చని సలహా ఇచ్చిన ఆర్థికవేత్త

1) డబ్ల్యూడబ్ల్యూ రోస్టోవ్ 2) రోడాన్ 3) లైబిన్‌స్టీన్ 4) షుల్జ్

**65.** అభివృద్ధి చెందుతున్న దేశాలు సాధించే ఆర్థికాభివృద్ధి అయిదు ప్రధాన దశల్లో జరుగుతుందని చెప్పిన ఆర్థికవేత్త?

1) పాల్ స్ట్రీటన్ 2) హర్షమన్ 3) డబ్ల్యూ.డబ్ల్యూ. రోస్టోవ్ 4) ఎ.కె. సేన్

**66.** భవిష్యత్తు తరాల వారి అవసరాలు తీర్చుకునే సామర్థ్యాన్ని దెబ్బతీయకుండా ప్రస్తుత తరంవారు తమ అవసరాలను తీర్చుకోవడమే 'కొనసాగించగల అభివృద్ధి' అని నిర్వచించిన కమిషన్

1) యూఎన్ఓ 2) బ్రూట్‌లాండ్ కమిషన్ 3) ఐబీఆర్‌డీ 4) ఏడీబీ

**67.** Growth without Development గ్రంథ రచయిత ఎవరు?

1) శామ్యూల్‌సన్ 2) రాబర్ట్ క్లోవ్ 3) కింబాల్, బర్గర్ 4) హక్

**68.** మానవ పేదరిక సూచీ – I ను ఎప్పటి నుంచి ప్రచురిస్తున్నారు?

1) 1993 2) 1995 3) 1997 4) 1999

**69.** శారీరక పెరుగుదలతో పాటు మానసిక వికాసంలోనూ వచ్చే మార్పులను తెలియజేసేది ఏ వృద్ధి?

1) ఆర్థిక వృద్ధి 2) సమ్మిళిత వృద్ధి 3) ఆర్థికాభివృద్ధి 4) సుస్థిరాభివృద్ధి

**70.** కిందివాటిలో ఏది పెరగడం వల్ల నిరుద్యోగం పెరిగి ప్రజల ఆదాయ స్థాయి తగ్గి, ఉత్పత్తికి గిరాకీ లేక పెట్టుబడిదారీ వ్యవస్థ తనకు తానే నాశనం అవుతుందని కారల్ మార్క్స్ ఊహించాడు?

1) స్థిర, చర మూలధనాల నిష్పత్తి 2) లాభాల రేటు

3) మిగులు విలువ 4) శ్రామిక ఉత్పత్తి రేటు

71. ఆర్థికాభివృద్ధిని చారిత్రాత్మక దృష్టితో విశ్లేషించినవారిలో ముఖ్యులు ఎవరు?

1) కార్ల్ మార్క్స్ 2) రాగ్నార్ నర్క్స్ 3) గున్నార్ మిర్డాల్ 4) హెగెల్

72. సంక్లిష్ట అభివృద్ధి సూచీ గురించి ఎవరు వివరించారు?

1) ఇర్వింగ్ ఫిషర్ 2) ఎవరెట్ హెగెన్ 3) జేమ్స్ బుకానన్ 4) డాల్టన్

73. ఒక దేశంలో అభివృద్ధి స్థాయిని అంచనా వేసేందుకు ఉపయోగించే అభివృద్ధి సూచికలను గుర్తించండి.

1) తలసరి ఆదాయం 2) భౌతిక జీవన ప్రమాణ సూచీ

3) మానవాభివృద్ధి సూచీ 4) అన్నీ

74. లైసేజ్ ఫెయిర్ (Laisez Fair) విధానం అంటే?

1) రక్షణ విధానం 2) ఏకస్వామ్య వర్తక విధానం

3) స్వేచ్ఛా వ్యాపార విధానం 4) స్వతంత్ర ఆర్థిక విధానం

75. అభిలషణీయ టారిఫ్ విధానం వల్ల ఒక దేశ సంక్షేమం?

1) ధనాత్మకం అవుతుంది 2) రుణాత్మకం అవుతుంది

3) గరిష్ఠం అవుతుంది 4) కనిష్ఠం అవుతుంది

76. పిగూ వైపరీత్యం దేనికి సంబంధించింది?

1) ఆదాయం పెరుగుతుంటే ద్రవ్య ఉపాంత ప్రయోజనం తగ్గుతుంది

2) జాతీయ ఆదాయ గణనలో భార్య భర్తకు చేసే సేవలు పరిగణనకు సంబంధించినవి

3) సంపూర్ణ ఉద్యోగితను సాధించేందుకు వేతన కోతకు సంబంధించి

4) ఏదీకాదు

77. స్థూల ఉత్పత్తికి, నికర ఉత్పత్తికి ఉన్న తేడా ఏమిటి?

1) తరుగుదల 2) నికర విదేశీ ఆదాయం

3) నికర ఎగుమతులు 4) తగ్గించిన సబ్సిడీలు

78. ఆదాయాన్ని ప్రస్తుత సంవత్సర ధరల్లో గణించగా వచ్చేది?

1) నామమాత్రపు ఆదాయం 2) వాస్తవ ఆదాయం

3) తలసరి ఆదాయం 4) వ్యష్టి ఆదాయం

79. ఉత్పత్తి కారకాల ఖరీదు దృష్ట్యా ఆదాయానికి నికర పరోక్ష పన్నులను చేర్చగా వచ్చేది

1) వ్యష్టి ఆదాయం 2) తలసరి ఆదాయం

3) మార్కెట్ ధరల దృష్ట్యా ఆదాయం 4) వ్యయార్హ ఆదాయం

80. ఉత్పత్తి మదింపు పద్ధతిలో పరిగణించకూడనివి ఏమిటి?

1) అంతర్గత విలువ 2) ముడి పదార్థాలు

3) అంతిమ వస్తువులు 4) స్వయం వినియోగం

81. వ్యక్తి ఆదాయంలో భాగం కానిది ఏమిటో గుర్తించండి.

1) ప్రభుత్వ బదిలీ చెల్లింపులు 2) వ్యాపార బదిలీ చెల్లింపులు

3) ప్రభుత్వ నికర వడ్డీ చెల్లింపులు 4) కార్పొరేట్ పన్ను చెల్లింపులు

**82.** విలువ చేర్చే పద్ధతి (Value Added Method) అని కిందివాటిలో దేన్ని పిలుస్తారు?

1) ఉత్పత్తి మదింపు పద్ధతి
2) ఆదాయ మదింపు పద్ధతి
3) వ్యయ మదింపు పద్ధతి
4) అన్నీ

**83.** కిందివాటిలో ఏది స్థూల జాతీయోత్పత్తిని పెంచుతుంది?

1) వడ్డీ రేటులో పెరుగుదల
2) జాతీయ రుణభారం పెరుగుదల
3) పెట్టుబడుల్లో పెరుగుదల
4) బడ్జెట్‌లో మిగులు

**84.** పన్ను రాబడిలో కేంద్ర ప్రభుత్వానికి అధిక రాబడిని ఇచ్చేది?

1) ఆదాయ పన్ను
2) కార్పొరేషన్ పన్ను
3) కేంద్ర ఎక్సైజ్ పన్ను
4) కస్టమ్స్ పన్ను

**85.** మార్కెట్ ధరల్లో జాతీయ ఆదాయం దేనికి సమానం?

1) మార్కెట్ ధరల్లో స్థూల జాతీయోత్పత్తి తరుగుదల
2) మార్కెట్ ధరల్లో నికర దేశీయోత్పత్తి – విదేశాల ఆదాయం
3) స్థూల జాతీయోత్పత్తి – పరోక్ష పన్నులు + సబ్సిడీలు
4) నికర జాతీయోత్పత్తి + పన్నులు – సబ్సిడీలు

**86.** పెట్టుబడిని పొదుపు అధిగమించినప్పుడు ఆదాయ ప్రవాహం ఏమవుతుంది?

1) స్థిరంగానే ఉంటుంది
2) పెరుగుతుంది
3) తగ్గుతుంది
4) రుణాత్మకం అవుతుంది

**87.** వ్యయార్హ ఆదాయం అంటే?

1) వ్యష్టి ఆదాయం
2) వ్యష్టి ఆదాయం – పన్నులు
3) వ్యష్టి ఆదాయం + పన్నులు
4) ఏదీకాదు

**88.** కిందివాటిలో ఏది జాతీయ ఆదాయాన్ని లెక్కిస్తుంది?

1) ప్రణాళికా సంఘం
2) ఆర్థిక సంఘం
3) సి.యస్.ఒ.
4) ఎన్‌డీసీ

**89.** ఎలాంటి హెచ్చుతగ్గులు, ఒడుదొడుకులు లేని ఆర్థిక సంవత్సరాన్ని ఏమని పిలుస్తారు?

1) ప్రాతిపదిక సంవత్సరం
2) ఆధార సంవత్సరం
3) విశిష్ట సంవత్సరం
4) అన్నీ

**90.** 'ద్రవ్యంతో కొలవడానికి వీలైన, విదేశాల నుంచి వచ్చే ఆదాయంతో సహా సంఘానికి వచ్చే ఆదాయమే జాతీయాదాయం' అని నిర్వచించినవారు

1) ఎ.సి. పిగూ
2) మార్షల్
3) కుజ్‌నెట్స్
4) మిర్డాల్

**91.** మార్కెట్ ధరలు, ఉత్పత్తి కారకాల ఖరీదు మధ్య తేడాను గుర్తించండి.

1) తరుగుదల
2) నికర విదేశీ కారక ఆదాయం
3) నికర పరోక్ష పన్నులు
4) ధరల్లో వచ్చిన మార్పు

www.eenadupratibha.net

**92.** భారతదేశంలో మొదటి ఈ–బడ్జెట్‌ను ఎప్పుడు, ఎవరు ప్రవేశపెట్టారు?

1) ఆంధ్రప్రదేశ్ 2016 – 17 ఆర్థిక సంవత్సరానికి

2) తమిళనాడు 2016 – 17 ఆర్థిక సంవత్సరానికి

3) గుజరాత్ 2015 – 16 ఆర్థిక సంవత్సరానికి

4) కేరళ 2015 – 16 ఆర్థిక సంవత్సరానికి

**93.** కిందివాటిలో ముస్లిం సంప్రదాయాలకు అనుగుణంగా ఉండే వ్యవస్థను గుర్తించండి.

1) రైత్వారీ వ్యవస్థ 2) మహల్వారీ వ్యవస్థ

3) జమీందారీ వ్యవస్థ 4) ఏదీకాదు

**94.** 'భారతదేశంలో భూసమస్యలు' అనే గ్రంథాన్ని రచించినవారు

1) డాక్టర్ వోల్కాట్ 2) డాక్టర్ పి.సి. జోషి

3) ఆర్.కె. ముఖర్జీ 4) ఆర్థర్ యంగ్

**95.** కౌలు సంస్కరణలపై తన అభిప్రాయాన్ని చెబుతూ 'ఎవరైనా ఒక వ్యక్తికి నిస్సారమైన భూమిని శాశ్వతంగా ఇచ్చేస్తే అతడు దాన్ని ఉద్యానవనంగా మారుస్తాడు. ఒకవేళ మంచి పండ్ల తోటను కొన్ని సంవత్సరాలకు కౌలుకు ఇస్తే అతడు దాన్ని ఎడారిలా మార్చేస్తాడు' అని అన్నదెవరు?

1) డాక్టర్ వోల్కాట్ 2) డాక్టర్ పి.సి. జోషి 3) ఆర్.కె. ముఖర్జీ 4) ఆర్థర్ యంగ్

**96.** '20 ఎకరాల గరిష్ఠ పరిమితి నిర్ణయిస్తే 63 మిలియన్ ఎకరాల మిగులు భూమి లభిస్తుంది. ఆ భూమిని భూమి లేని పేదలకు సాగు కోసం పంపిణీ చేయవచ్చు' అని 1969లో అంచనా వేసిన ఆర్థిక ప్రముఖుడు ఎవరు?

1) పి.సి. మహలనోబిస్ 2) డి.ఆర్. గాడ్గిల్

3) ప్రొఫెసర్ వి.కె.ఆర్.వి. రావు 4) అరవింద్ భట్టాచార్య

**97.** 'భూస్వాముల రాజకీయ, సాంకేతిక బలమే భూసంస్కరణలకు పెద్ద అవరోధం' అని పేర్కొన్న ఆర్థికవేత్త?

1) వి.ఎం. దండేకర్ 2) గున్నార్ మిర్దాల్

3) జి. పార్థసారధి 4) ప్రసాదరావు

**98.** 2004లో ఏర్పడిన కోనేరు రంగారావు కమిటీ ప్రభుత్వానికి 104 సిఫార్సులు చేసింది. అయితే వీటిలో భూసంస్కరణలకు సంబంధించిన సిఫార్సులు ఎన్ని?

1) 10 2) 15 3) 25 4) 32

**99.** అన్యాక్రాంతం అవుతున్న గిరిజన భూముల సంరక్షణ నిమిత్తం 'ఆంధ్రప్రదేశ్ గిరిజన భూముల పరిరక్షణ చట్టం' ఎప్పుడు చేశారు?

1) 1963 2) 1965 3) 1970 4) 1975

**100.** 2004 మార్చి వరకు ఆంధ్రప్రదేశ్‌లో పంపిణీ చేసిన మొత్తం భూ విస్తీర్ణం (లక్షల ఎకరాల్లో)

1) 24.02 2) 42.02 3) 36.02 4) 48.02

**101.** రాష్ట్రంలో వర్షపాత విస్తరణ ఆధారంగా అడవులను ఎన్ని రకాలుగా వర్గీకరించారు?

1) 5 2) 6 3) 7 4) 3

**102.** అత్యంత విలువైన ఎర్రచందనం ఉన్న అడవులను గుర్తించండి.

1) పాపికొండలు 2) నల్లమల అడవులు

3) శేషాచలం అడవులు 4) సత్యమంగళం అడవులు

**103.** ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ విశ్వవిద్యాలయం మన రాష్ట్రంలోని నేలలను ఎన్ని ప్రధాన రకాలుగా విభజించింది?

1) 6 2) 5 3) 4 4) 3

**104.** గోదావరి నది ఆంధ్రప్రదేశ్‌లో ఇంచుమించు ఎన్ని కిలోమీటర్ల మేర ప్రవహిస్తుంది?

1) 740 2) 550 3) 350 4) 250

**105.** మన రాష్ట్రంలో సుమారు ఎన్ని టీఎంసీల భూగర్భ జలం అందుబాటులో ఉంటుందని అంచనా వేశారు?

1) 479 2) 400 3) 355 4) 260

**106.** కృష్ణా నది బంగాళాఖాతంలో కలిసే ప్రదేశం ఏది?

1) అంతర్వేది 2) బాసర

3) హంసల దీవి 4) కొమరిగిరి

**107.** ఆంధ్రప్రదేశ్‌లో పారిశ్రామిక అభివృద్ధిని వేగవంతం చేయడానికి 'ఆంధ్రప్రదేశ్ ఇండస్ట్రియల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్'ను ఏ ప్రణాళికా కాలంలో స్థాపించారు?

1) 1వ 2) 2వ 3) 3వ 4) 4వ

**108.** పిగ్మీ ప్రణాళికలు అని వేటిని పిలుస్తారు?

1) విఫల ప్రణాళికలు

2) నిరంతర ప్రణాళికలు

3) వార్షిక ప్రణాళికలు

4) విజయం సాధించిన ప్రణాళికలు

**109.** 4వ ప్రణాళిక ప్రధానంగా ఏయే అంశాలపై దృష్టి సారించింది?

1) నిరుద్యోగం, పేదరికం 2) సమ్మిళిత అభివృద్ధి

3) మానవ వనరుల అభివృద్ధి 4) శక్తి

**110.** ఆంధ్రప్రదేశ్‌లో గ్రామీణాభివృద్ధిని వేగవంతం చేసేందుకు, సహకార పరపతి రంగాన్ని పటిష్ఠం చేసేందుకు ఏక గవాక్ష విధానాన్ని ఏ ప్రణాళికా కాలంలో అమలుచేశారు?

1) 5వ 2) 6వ 3) 7వ 4) 8వ

**111.** నీతి ఆయోగ్‌లో నాలుగు డివిజన్లు ఉంటాయి. వాటిని గుర్తించండి.

1) అంతర్రాష్ట్ర మండలి, ప్రణాళికా మూల్యాంకనం

2) ఆఫీస్, యునిక్ ఐడెంటిఫికేషన్ అథారిటీ ఆఫ్ ఇండియా

3) డైరెక్ట్ బెనిఫిట్ ట్రాన్స్‌ఫర్

4) అన్నీ

**112.** హజారే, దత్ కమిటీలు ప్రభుత్వాలకు చేసిన సూచనలు లేదా సిఫార్సులు ఏవి?

1) ఎంఆర్‌టీపీ చట్టాన్ని పటిష్ఠం చేయడం

2) ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు లైసెన్సులు సులభంగా మంజూరు చేయడం

3) ద్రవ్యోల్బణాన్ని కట్టడి చేయడం

4) ఏదీకాదు

**113.** ఐటీఐఆర్ కేంద్రాలు అంటే ఏమిటి?

1) ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ ఎనేబుల్డ్ సర్వీసెస్‌లు

2) ఎలక్ట్రానిక్స్ హార్డ్‌వేర్ తయారీ యూనిట్లు

3) ప్రజాప్రయోజనాలు, నివాస ప్రాంతాలు, పరిపాలనా సేవల కలయిక

4) అన్నీ

**114.** స్పెషల్ ఎకనమిక్ జోన్ (సెజ్) అంటే ఏమిటి?

1) రాష్ట్రంలోకి విదేశీ పెట్టుబడులను ఆకర్షించడం

2) ఒక స్థిరమైన ఆర్థిక పాలన, సరళీకృత అనుమతులు

3) ప్రపంచ స్థాయి మౌలిక సౌకర్యాలను పారిశ్రామికవేత్తలకు అందించడం

4) అన్నీ

**115.** రాష్ట్రంలో ఉన్న 80 కార్పొరేషన్లలో చాలావరకు తీవ్రమైన నష్టాల్లో ఉండటాన్ని గమనించిన ఏపీ ప్రభుత్వం వాటికి పరిష్కారాలు సూచించేందుకు ఏర్పాటు చేసిన కమిటీ?

1) కె.సుబ్రహ్మణ్యం కమిటీ  2) కుటుంబరావు కమిటీ

3) జి.పార్థసారథి కమిటీ  4) రంగయ్యనాయుడు కమిటీ

**116.** ఆంధ్రప్రదేశ్‌లో ఏ జిల్లాలో తక్కువ పరిశ్రమలు ఉన్నాయి?

1) గుంటూరు  2) విశాఖ  3) విజయనగరం  4) కడప

**117.** రాష్ట్రంలో ప్రస్తుతం రూ.18,431 కోట్ల పెట్టుబడులతో ఎన్ని భారీ పరిశ్రమలు నిర్మాణ దశలో ఉన్నాయి?

1) 46  2) 66  3) 36  4) 56

**118.** ప్రభుత్వ అంచనా ప్రకారం 2015 – 16 ఆర్థిక సంవత్సరంలో నమోదైన పారిశ్రామిక వృద్ధి రేటు?

1) 11.13%  2) 9.13%  3) 8.13%  4) 10.13%

**119.** 2015 – 16 ఆర్థిక సంవత్సరంలో ఏపీ ప్రభుత్వానికి సేవారంగం ద్వారా లభించిన ఆదాయం జీడీపీలో ఎంత శాతం?

1) 31.3%  2) 41.3%  3) 51.3%  4) 28.5%

**120.** ఆంధ్రప్రదేశ్‌లో 'ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్యుత్ బోర్డు (ఏపీఎస్ఈబీ)'ని ఎప్పుడు ఏర్పాటు చేశారు?

1) 1959, ఏప్రిల్ 1  2) 1966, ఏప్రిల్ 1

3) 1975, ఏప్రిల్ 1  4) 1986, ఏప్రిల్ 1

**121.** ఏపీఎస్ఈబీని ఆర్థిక సంస్కరణల్లో భాగంగా ఏపీ పవర్ ట్రాన్స్‌మిషన్ కార్పొరేషన్, ఏపీ పవర్ జనరేషన్ కార్పొరేషన్‌లుగా ఎప్పుడు విభజించారు?

1) 1994  2) 1997  3) 1999  4) 2001

**122.** ప్రపంచంలో అతిపెద్ద సోలార్ పార్కును మన రాష్ట్రంలో ఎక్కడ నిర్మిస్తున్నారు? సామర్థ్యం ఎంత?

1) తూర్పు గోదావరి – 2200 MW  2) అనంతపురం – 2200 MW

3) కర్నూలు – 2500 MW  4) ప్రకాశం – 2500 MW

**123.** 100 శాతం ఎల్ఈడీ వెలుగులు విరజిమ్ముతున్న నగరం?

1) విజయవాడ  2) తిరుపతి  3) కర్నూలు  4) విశాఖపట్నం

**124.** దేశంలోని జాతీయ రహదారుల్లో ఆంధ్రప్రదేశ్ శాతం?

1) 10.26%  2) 8.26%  3) 6.26%  4) 4.26%

**125.** ఆంధ్రప్రదేశ్‌లో మొదటి రైల్వే లైన్ ఎప్పుడు, ఎక్కడ ప్రారంభించారు?

1) 1864లో రేణిగుంట – పుత్తూరు  2) 1866లో బందరు – విజయవాడ

3) 1865లో తిరుపతి – చెన్నపట్నం  4) 1867లో విశాఖ – కాకినాడ

**126.** దేశంలో సహజ ఓడరేవు ఏది?

1) విశాఖపట్నం  2) ముంబయి  3) చెన్నై  4) కోల్‌కతా

**127.** మన రాష్ట్రం నుండి సాలీనా ఎన్ని మిలియన్ టన్నుల వస్తువులను ఎగుమతి చేయాలని ఆంధ్రప్రదేశ్ ఓడరేవుల శాఖ లక్ష్యంగా నిర్ణయించుకుంది?

1) 150  2) 173  3) 185  4) 124

**128.** మన రాష్ట్రంలో కొత్తగా నిర్మించ సంకల్పించిన గ్రీన్‌ఫీల్డ్ విమానాశ్రయాలు ఎన్ని?

1) 2  2) 3  3) 4  4) 5

**129.** 2015 – 16 ఆర్థిక సంవత్సరానికి రాష్ట్రంలోని రవాణా శాఖ ఎంత వృద్ధి రేటును సాధించింది?

1) 20.70%  2) 16.70%  3) 24.5%  4) ఏదీకాదు

**130.** భారత ప్రభుత్వం ఏ సంవత్సరాన్ని భారత సందర్శన సంవత్సరంగా ప్రకటించింది?

1) 1991  2) 1995  3) 1999  4) 2006

**131.** ఆంధ్రప్రదేశ్‌లో వసతుల ఆధారంగా పర్యాటక స్థలాలను ఎన్ని రకాలుగా వర్గీకరించారు?

1) 3  2) 5  3) 7  4) 6

**132.** టూరిజంను అభివృద్ధి చేయడానికి పర్యాటక శాఖ ఏపీని ఎన్ని టూరిస్ట్ హబ్‌లుగా విభజించింది?

1) 10  2) 8  3) 5  4) 3

**133.** ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ విధానం 2014 – 2020 లక్ష్యాలను గుర్తించండి.

1) భారతదేశ సిలికాన్ కారిడార్‌గా ఏపీ గుర్తింపు పొందాలి.

2) ఐటీ రంగంలో 2 బిలియన్ డాలర్ల పెట్టుబడులు ఆకర్షించాలి.

3) ఎలక్ట్రానిక్స్ తయారీలో 5 బిలియన్ డాలర్ల పెట్టుబడులు ఆకర్షించాలి.

4) అన్నీ

**134.** అన్ని పోలీస్ స్టేషన్లను కంప్యూటరైజ్ చేసే కార్యక్రమాన్ని మన రాష్ట్రంలో ఎలా పిలుస్తున్నారు?

1) ఈ–పోలీస్  2) ఈ–కాప్స్

3) ప్రజాబంధు  4) ఏదీకాదు

**135.** నవ్యాంధ్రప్రదేశ్ అభివృద్ధికి 7 అంచెల వ్యూహంతో పాటు 5 గ్రిడ్లను కూడా ఏర్పాటు చేసింది. వాటిని గుర్తించండి.

1) నీటి గ్రిడ్, విద్యుత్ గ్రిడ్  2) రహదారుల గ్రిడ్

3) ఆప్టిక్ ఫైబర్ గ్రిడ్, గ్యాస్ గ్రిడ్ 4) అన్నీ

**136.** మన రాష్ట్రంలో ప్రధానమంత్రి ఆవాస్ యోజన కింద ఆర్థికంగా బలహీన వర్గాలకు నిర్మించే గృహాల సంఖ్యను గుర్తించండి.

1) 1,20,106  2) 1,50,676  3) 1,96,206  4) 1,02,378



www.eenadupratibha.net

**137.** పిల్లలు బడి మానివేయకుండా ఉండేందుకు, డ్రాపవుట్ రేట్ తగ్గించేందుకు చేపట్టిన పథకం?

1) విందాం – నేర్చుకుందాం   2) బడి పిలుస్తోంది
3) నేర్పుదాం – నేర్చుకుందాం   4) బడి గంటలు

**138.** మన రాష్ట్రంలో ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (ఐఐటీ)ని ఎక్కడ ఏర్పాటు చేయబోతున్నారు?

1) అమరావతి   2) విజయవాడ   3) విశాఖపట్నం   4) తిరుపతి

**139.** రాష్ట్ర విద్యార్థుల్లో నైపుణ్యం పెంచడం ద్వారా వారికి ఉపాధి అవకాశాలు పెంచే ఉద్దేశంతో ఏర్పాటు చేసింది

1) ఏపీ స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్
2) యానిమేటెడ్ స్కిల్ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్
3) ఐటీ అండ్ సీటీ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్
4) అన్నీ

**140.** హాస్పిటల్స్‌లో మాతా – శిశువులకు ఆర్ఎఫ్ఐడీ ట్యాగ్‌లు అమర్చాలని ప్రభుత్వం నిర్ణయించడానికి గల కారణం

1) తల్లీ బిడ్డల క్షేమ సమాచారం డాక్టర్లు తెలుసుకునే నిమిత్తం
2) నవజాత శిశువుల ఆరోగ్య పరిస్థితిని ఎప్పటికప్పుడు విశ్లేషించేందుకు
3) నవజాత శిశువుల అపహరణ జరగకుండా చూసేందుకు
4) అన్నీ

**141.** గిరిజన ప్రాంతాల్లో 6 నెలల నుంచి 6 సంవత్సరాల మధ్య వయసున్న పిల్లల పౌష్టికాహార అవసరాలను తీర్చడం కోసం ప్రవేశపెట్టిన పథకం

1) అమ్మ లాలింపు   2) గిరి గోరుముద్దలు
3) అడవి తల్లి లాలన   4) అమృత హస్తం

**142.** ఆడ పిల్లలను పుట్టినప్పటి నుంచి డిగ్రీ వరకు వివిధ దశల్లో ప్రోత్సహించేందుకు గాను మన రాష్ట్ర ప్రభుత్వం బంగారు తల్లి పథకాన్ని ఎప్పుడు ప్రారంభించింది?

1) 2013, మే 1   2) 2012, మే 1   3) 2011, మే 1   4) 2014, మే 1

**143.** మహిళలను గృహ హింస నుంచి రక్షించేందుకు ఉద్దేశించిన గృహహింస చట్టం ఎప్పటి నుంచి అమల్లోకి వచ్చింది?

1) 2003   2) 2005   3) 2007   4) 2009

**144.** ఆంధ్రప్రదేశ్ కార్మిక సంక్షేమ నిధి చట్టాన్ని ఎప్పుడు రూపొందించారు?

1) 1983   2) 1985   3) 1987   4) 1991

**145.** ప్రమాదంలో మరణించిన కార్మికుడికి వివిధ పథకాల నుంచి ఎంత పరిహారం అందుతుంది?

1) రూ.2 లక్షలు   2) రూ.3 లక్షలు   3) రూ.5 లక్షలు   4) రూ.6 లక్షలు

**146.** రాష్ట్రంలో అసంఘటిత రంగ కార్మికుల కోసం చంద్రన్న బీమా పథకాన్ని ఎప్పుడు ప్రారంభించారు?

1) 2014, మే 1   2) 2015, మే 1
3) 2016, మే 1   4) 2016, అక్టోబరు 2

**147.** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో లభించే వివిధ ఖనిజ నిక్షేపాల సంఖ్యను గుర్తించండి.

1) 28   2) 30   3) 38   4) 48

**148.** మన రాష్ట్రంలో అతి తక్కువ తీరప్రాంతం ఉన్న జిల్లాను గుర్తించండి.

1) నెల్లూరు 2) కృష్ణా 3) పశ్చిమగోదావరి 4) ప్రకాశం

**149.** మన రాష్ట్రంలో భౌగోళికంగా అత్యధిక విస్తీర్ణం ఉన్న జిల్లా

1) తూర్పుగోదావరి 2) అనంతపురం 3) కడప 4) కర్నూలు

**150.** మన రాష్ట్రంలో ఏ జిల్లా ఒడిశా, ఛత్తీస్‌గఢ్, తెలంగాణ రాష్ట్రాలతో సరిహద్దును కలిగి ఉంది?

1) కర్నూలు 2) శ్రీకాకుళం 3) విశాఖపట్నం 4) తూర్పుగోదావరి

**సమాధానాలు**

1-3; 2-2; 3-4; 4-3; 5-1; 6-1; 7-2; 8-3; 9-3; 10-2; 11-4; 12-4; 13-1; 14-3; 15-1; 16-1; 17-4; 18-3; 19-4; 20-2; 21-4; 22-4; 23-4; 24-3; 25-1; 26-4; 27-1; 28-2; 29-4; 30-3; 31-4; 32-3; 33-2; 34-4; 35-3; 36-2; 37-1; 38-4; 39-2; 40-1; 41-2; 42-2; 43-1; 44-2; 45-1; 46-4; 47-1; 48-4; 49-3; 50-1; 51-3; 52-4; 53-1; 54-2; 55-4; 56-2; 57-1; 58-1; 59-2; 60-1; 61-4; 62-1; 63-2; 64-1; 65-3; 66-2; 67-2; 68-3; 69-3; 70-1; 71-1; 72-2; 73-4; 74-3; 75-3; 76-2; 77-1; 78-1; 79-3; 80-2; 81-4; 82-1; 83-3; 84-2; 85-1; 86-3; 87-2; 88-3; 89-2; 90-1; 91-3; 92-1; 93-2; 94-3; 95-4; 96-1; 97-1; 98-2; 99-3; 100-2; 101-1; 102-3; 103-4; 104-4; 105-3; 106-3; 107-2; 108-3; 109-1; 110-3; 111-4; 112-2; 113-4; 114-4; 115-1; 116-3; 117-2; 118-1; 119-3; 120-1; 121-3; 122-2; 123-4; 124-3; 125-1; 126-1; 127-2; 128-4; 129-1; 130-1; 131-1; 132-3; 133-4; 134-2; 135-4; 136-1; 137-2; 138-4; 139-1; 140-3; 141-2; 142-1; 143-2; 144-3; 145-3; 146-3; 147-4; 148-3; 149-2; 150-4.

**(ఈ నమూనా ప్రశ్నపత్రాన్ని తిరుపతిలోని శ్రీ ప్రజ్ఞ కాంపిటీటివ్ స్టడీ సర్కిల్ నిపుణుల బృందం రూపొందించింది.)**

www.eenadupratibha.net